# విద్యుత్ సవరణ చట్టాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 3 : కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం రైతుసంఘాలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయనందుకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) పిలుపులో భాగంగా పట్టణంలో అంబేద్కర్ కూడలిలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, వార్ల వెంకటయ్యలు మాట్లాడుతూ దేశంలో రైతువ్యతిరేక నల్లచట్టాలు ఉపసంహరించుకున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు మరణానికి కారణమైన కేంద్ర హోం శాఖ సహాయమంత్రిని బర్తరఫ్ చేసి అతడి కుమారుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీ చుట్టుపక్కల వ్యర్థాలు తగలబెట్టారని ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని వారు విమర్శించారు. రైతులకు 50శాతం పెట్టుబడి కలిపి మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు కృష్ణాజీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, కేవీపీఎస్ జిల్లా నాయకుడు సత్యనారాయణ, రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్, బాలరాజు, ఏఐటీయూసీ నాయకులు కొత్త రామస్వామి, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.



విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

## నేటి నుంచి మర్రి పాదయాత్ర పునఃప్రారంభం

బిజినేపల్లి, అక్టోబర్ 3 : పదేండ్ల ప్రస్థానంలో భాగంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర బుధవారం నుంచి మండలంలోని పునఃప్రారంభమవుతోంది. ఆయాగ్రామాల్లో పర్యటించి చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభంతో పాటు, ఇంకా చేయాల్సిన పలు అభివృద్ధి పనులపై ప్రజలను అడిగి తెలుసుకోనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి తెలిపారు. పాదయాత్ర కల్వకుంట తండా, వెలుగొండ, గౌరారంతండా, గౌరారం, మంగనూరులో ఉం టుందన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పడాలి

తెలకపల్లి, అక్టోబర్ 3 : ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పడాలని హెచ్‌ఎం బిచ్యానాయక్ అన్నారు. మండలంలోని గౌరెడ్డిపల్లిలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థులు నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పడాలన్నారు. తడిచెత్త, పొడిచెత్త, హానీకరమైన చెత్తను ఏ విధంగా తొలగించాలో వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజశ్రీ, లహరి, నిఖిత తదితరులు ఉన్నారు.


Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.353 of 2022
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... Disputant
And
B. Shiva Reddy and others ... Opponents
NOTICE
To
2) B. Shiva Reddy S/o B. Narayana Reddy, aged 40 years, Occ: Civil Contractor, R/o H.No.3-54, Gangaram (V), Bijinepally (M), Nagarkurnool (D) Opponents
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **07-10-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415


# ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు సీఎన్‌ఆర్ విద్యార్థులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 3 : ఫుట్‌బాల్ పోటీల్లో సీఎన్‌ఆర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. అండర్-14,17 విభాగాల్లో ఫుట్‌బాల్ ఆడేందుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన మండలస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సీఎన్‌ఆర్ విద్యార్థులు 7వ తరగతికి చెందిన యక్షిత్, జస్వంత్, చరణ్‌తేజ్, శ్రేష్ఠ, నక్షత్ర, 6వ తరగతికి చెందిన లాస్య, 9వ తరగతికి చెందిన హరిణి, తన్మై, ఇందు, అక్షిత, 10వ తరగతికి చెందిన శ్రీనిధి, త్రిశలేశ్వర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌శర్మ, యాజమాన్యం ఫసీయొద్దీన్, వెంకటేశ్వర్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నరేశ్, ఆనంద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



ఫుట్‌బాల్ ఉమ్మడి జిల్లాకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్


**నోటీసు**
మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి అచ్చంపేట వారి కోర్టులో
E.P.No.03/2023
Between:
M.A.Haji ... Decree Holoder
And
Md. Sulthan and others ... Judgement Debtors
To
1. Md. Sultan S/o Kota Mahabub Ali, aged 55 years, Occ: Agriculture
2. Md. Quyyum S/o Md. Niranjan, aged 28 years, Occ: Agriculture, both are R/o Nadimapally Village, Achampet Mandal, Nagarkurnool District.
పై పిటిషన్‌లో మీరు Judgement Debtors No.1వ మరియు 4వ వారు అయి ఉన్నారు. దావా నెం.78/2021 లోని డిక్రీ అమలు గురించి పై తెలిపిన Decree Holder మీపైన పిటిషన్ దాఖలు చేసి యున్నారు. మీరు కోర్టు నుండి పంపిన నోటీసులు తీసుకోనందున, ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, తేది: 06-10-2023 రోజున ఉ॥ 10-30 గం॥లకు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కాని పై తెలిపిన కోర్టులో హాజరై పై డిక్రిని ఎందుకు అమలు చేయకూడదో లిఖిత పూర్వకంగా తెలియ జేయగలరు. లేనిచో మీ పరోక్షములో పై కేసు పరిష్కరించబడును.
//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఇట్లు
**కె. వెంకటరమణ,** న్యాయవాది, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లా. సెల్:7981289389

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా మా క్లయింట్ అయిన కళ్ళు నిఖిల్ కుమార్ రెడ్డి తండ్రి కళ్ళు కిష్ట రెడ్డి, నివాసం ఇం.నెం.18-240/7, ఈశ్వర్ కాలనీ, షాద్‌నగర్ టౌన్ అండ్ మున్సిపాలిటీ, ఫారూఖ్‌నగర్ మండలము, రంగారెడ్డి జిల్లా, సూచన మేర సమస్త ప్రజలకు తెలియజేయడమేమనగా కలకొండ మనోజ్ కుమార్ తండ్రి రాంబాబు, నివాసం ఇం.నెం.18-240/7, ఎల్.ఎన్.కాలని, షాద్‌నగర్ టౌన్ అండ్ మున్సిపాలిటి, ఫారూఖ్‌నగర్ మండలము, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ గార్లతో దిగువ షెడ్యూలులో కనబరిచిన ఆస్తి విషయములో పై తెలిపిన మా క్లయింట్ కొనుగోలు చేయుటకు నిర్ణయించి విక్రయ ఒప్పందం కుదుర్చుకుని గణనీయమైన మొత్తమును విక్రయ ప్రతి ఫలములో భాగముగా చెల్లించినారు. కావున ఇట్టి దిగువ షెడ్యూల్ ఆస్తి విషయములో ఎవరికైనను ఎలాంటి ఆక్షేపణలు , క్లయిములు, వాటాలు, ఋణభారములు, ముందస్తు ఒప్పందములు మరి ఏ ఇతర హక్కులు కలిగి ఉన్నచో ఈ ప్రకటన వెలువడినప్పటి నుండి (7) రోజులలో తగిన సాక్షాదారాలను క్లయిమ్ అఫిడవిట్‌లో పొందుపరచి దిగువ తెలిపిన అడ్రస్ నందు సంప్రదించగలరు. తరువాత వచ్చే ఎలాంటి ఆక్షేపణలైన నిరాధారముగా భావించి మా క్లయింట్ సదరు షెడ్యూల్ ఆస్తి విషయములో రిజిస్ట్రీ చేసుకొనుటకై ముందుకు కొనసాగగలరు.
**షెడ్యూల్ ఆస్తి :** నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలము, పోల్కంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 432/1, విస్తీర్ణము ఎ.01-03 గుంటలు, **ఇట్టి ఆస్తికి హద్దులు:- తూర్పు:** ఇతరుల భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరము:** ఇతరుల భూమి మరియు , **దక్షిణము:** ఇతరుల భూమి
**జి. ప్రశాంత్,** BCA, LL.B.,అడ్వకేట్
ఇం.నెం.13-220/1, షాద్‌నగర్ - 509216
రంగారెడ్డి జిల్లా. సెల్:9848141321


## గ్రామాలకు బతుకమ్మ చీరల పంపిణీ



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

తాడూరు, అక్టోబర్ 3 : మండలంలోని 24 గ్రామాలకు బతుకమ్మ చీరలను మంగళవారం ఆయా గ్రామాలకు పంపిణీ చేశామని ఎంపీడీవో గంగామోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామాలకు గానూ 10,471 మంది మహిళలకు చీరలు అందజేయనున్నట్లు తెలిపారు. చీరలను మంగళవారం నుంచే ఆయా గ్రామాల్లో లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని డీలర్లకు, సర్పంచులకు సూచనలు ఇచ్చామన్నారు.

## రేపటి నుంచి ఎస్‌ఏ 1 పరీక్షలు : డీఈవో

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 3 : జిల్లాలో ఈ నెల 5వ తేదీ నుంచి 1వ తరగతి నుంచి 10 తరగతి విద్యార్థులకు ఎస్‌ఏ-1(సమ్మేటివ్ అసెస్‌మెంట్) పరీక్షలు ప్రారంభం కానున్నాయని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1,148 ప్రభుత్వ, ప్రైవేటు తదితర రకాల గురుకులాల పాఠశాలల్లోని 1,07,554 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు జరుగుతాయన్నారు. 1నుంచి 5వతరగతి వరకు ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని, 6,7 తరగతులకు ఉదయం 10 గంటల నుంచి 12.45 గంటల వరకు, 9,10 విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, 8వతరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.45 గంటలవరకు పరీక్షలు ఉంటాయని వివరించారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా

తెలకపల్లి, అక్టోబర్ 3 : మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద బుధవారం నుంచి ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుతామని తాసీల్దార్ మురళీ మోహన్ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 19వ తేదీ వరకు ఓటరు నమోదు చేసుకున్న వారి పేర్లు మాత్రమే జాబితాలో ఉంటాయన్నారు. గత నెల 20వ తేదీ నుంచి ఓటరు నమోదు చేసుకున్న వారిపేర్లను తర్వాత జాబితాలో ప్రదర్శిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా విధులు నిర్వహించాలో, జాబితా ఏ విధంగా సిద్ధం చేయాలనే వాటిపై ఇప్పటికే తెలియజేశామని పేర్కొన్నారు.

## వివిధ రకాల పంటలతో అధిక దిగుబడి

**● ఏడీఆర్ మల్లారెడ్డి సూచన**

బిజినేపల్లి, అక్టోబర్ 3 : రైతులు తమకు ఉన్న పొలంలో ఒకే పంటను కాకుండా వివిధ రకాల పంటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో అధికసాంద్రత పత్తిసాగు యాజమాన్యంపై రైతులకు శిక్షగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిలో అధిక సాంద్రత పద్ధతి పాటించి తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు పెంచి ఒకేసారి పంటకోతను తీసుకునే విధంగా పంటకాలాన్ని తగ్గించాలన్నారు. దీంతో పంట సమయంలో పంటను వేసుకోవాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయంలో ఒక పంటను కాకుండా అన్ని రకాల పంటలను పండించినట్లైతే రైతులు తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చన్నారు. దక్షిణ తెలంగాణ మండలంలో అన్నిరకాల నేలలు ఉంటాయి కాబట్టి రైతు సోదలందరూ అధికసాంద్రత పత్తి సాగు చేసుకోవాలని కోరారు. కారక్రమంలో భరత్, భూషణ్, కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, దేవకి, భూహణి, రామకృష్ణ, కాంతం, శాస్త్రవేత్తలు రైతులు ఉన్నారు.

## ఫిజిక్స్ విభాగంలో నోబెల్ దక్కడం హర్షణీయం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 3 : అట్టో సెకండ్ పల్స్ ఆఫ్ లేజర్‌లైట్ ద్వారా పదార్థంలోని ఎలక్ట్రాన్ డైనమిక్స్ అధ్యయనం చేసిన ముగ్గురు ఫిజిక్స్ శాస్త్రవేత్తలు పియరీ అగోస్టెనీ, ఫెరెన్స్ క్రౌజ్, అన్నే ఎల్ హుల్లియర్‌లకు ఫిజిక్స్ విభాగంలో 2023 సంవత్సరానికి గానూ నోబెల్ బహుమతి దక్కడంపై శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ మంగళవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీశ్రీ కళావేదిక జాతీ య సహాయ కార్యదర్శి, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మనదేశం నుంచి సాహిత్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్, ఫిజిక్స్‌లో సీవీ రామన్ మనదేశం పౌరసత్వం నుంచి నోబెల్ గెలిస్తే, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన మనదేశ పౌరసత్వం నుంచి సాహిత్యం, ఫిజిక్స్‌లో మన పరిశోధనలు నోబెల్ స్థాయిలో లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చెందాల్సిన అంశమన్నారు. మనదేశ మేధావులకు ఇక్కడే సరైన గుర్తింపు, పరిశోధనలకు ప్రోత్సాహం ఇస్తే శాస్త్రవేత్తలు ప్రతిభ చూపుతారన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో అరుణ్‌కుమార్, కొత్వాల్ కార్తీక్, శ్రీనివాసు లు, రవికిరణ్‌రెడ్డి, ఎల్లన్న, మహేశ్, స్వామి, శివ ఉన్నారు.

## స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 3 : జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి నేషనల్ మిన్స్ కం మెరిట్ (ఎన్‌ఎంఎంఎస్) స్కాలర్‌షిప్ పొందేందుకు ఎంపిక పరీక్షను రాసే విద్యార్థులు ఈనెల 13వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో గోవిందరాజులు తెలిపారు. సంబంధిత వివరాలు కోసం http//bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పత్రాలను జతచేసి అక్టోబర్ 16వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. పరీక్షను డిసెంబర్ 10వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING**
Affiliated to JNTUH, Approved by AICTE& Govt. of Telangana.
Dharmapur, Mahabubnagar-509 001
(Non-Minority) web : www.jpnce.ac.in
**CATEGORY 'B' NOTIFICATION FOR M.TECH ADMISSIONS FOR 2023-24**
Course – M.Tech (DSCE)
Intake – 18 | Seats - 05
The last date for submission Applications is **Date: 06-10-2023.** Admissions will be made as per the guidelines of Telangana State Council of Higher Education. Tuition Fee for Rs. 57,000/-.
**Contact : 8886680025/12**
Date : 03.10.2023 **Sd/- PRINCIPAL**

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**
★ I, **ABDUL HAFEEZ KHAN,** S/o: **GULAM RASOOL KHAN,** Passport No : **X 8410142,** R/o: 24-134, Fazal Banda, Badepally, Jadcherla, Mahabub Nagar - 509301, Changed my name as **MOHAMMED ABDUL HAFEEZ KHAN**
NT-MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794